నేను వెళ్ళేసరికి రెడ్డిగారు వాలుకుర్చీలో ఆదిశేషువుపైన శ్రీ మహావిష్ణువు ఎంత హాయిగా విశ్రమిస్తాడో అంత హాయిగానూ పవ్వళించి ఉన్నారు. నోట్లో చుట్టా, రైలింజనులా వస్తున్న దాని పొగా, ఆయన మేలుకునే ఉన్నారన్న విషయం తెలియజేస్తూ ఉన్నాయి.

"శయనించు మా అయ్య శ్రీ చిద్విలాసా" అంటూ పాటలైతే పాడటం లేదు గాని, ముగ్గురు వందిమాగధులు వినయంగా చేతులు కట్టుకుని నిలబడి స్వామి ఏమి సెలవిస్తాడోనని తదేకదృష్టితో చూస్తున్నారు.

ఎయిర్—కండిషన్డ్ గదేమో చుట్ట పొగ దట్టంగా గదంతా ఆక్రమించి కొత్తగా వచ్చిన వాళ్ళను ఉక్కిరి బిక్కిరి చేస్తూంది. అయినా చుట్ట మాత్రం "కర్మణ్యేవాధికారస్తే" అన్నట్లు పొగ వదులుతూనే ఉంది.

గది లోపలకు వెళ్ళగానే రెడ్డిగారు నన్ను చూడలేదు. నేనే వచ్చినట్లు సూచనగా దగ్గాలనుకోవటమూ, చుట్ట పొగకి ఉక్కిరి బిక్కిరై దగ్గు దానంతటదే వచ్చేయటం— రెండూ ఒక్కసారే జరిగిపోయాయి. రెడ్డి గారి ఆలోచనలకు అంతరాయం కలిగింది కాబోలు, చిరుకోపం ప్రదర్శిస్తూ చూశారు.

"ఆఁ! వచ్చేవా? రారా!..... నీ కోసమేజూస్తున్నా ఇంతాలిస్యం అయిందేం?" అన్నారు.

నేనేం మాట్లాడలేదు — తప్పు చేసిన వాడిలా.

"నీతో బోల్డు పనుందయ్యా పంతులూ!" అని నా వైపు చూసి చుట్ట పొగతో నా అవస్థ గమనించి పెద్దగా నవ్వారు.

"ఆదేంటది! ఎదవది నా చుట్ట పొగకే తట్టుకోలేకపోతే మరేవన్నా నా పనులు ఏటి జేసిపెట్ట గలవయ్యా!... అసలీ చుట్ట పొగతోనే గదంటయ్య ఇంగిలీసోడు రైలింజను కనిపెట్టిందీ?" అన్నారు

ఈ డైలాగు పాతదే. అయినా జేమ్స్ వాట్ ఆవిరి యంత్రమూ, జార్జ్ స్టీఫెన్‌సన్ రైలింజనూ కనిపెట్టారన్న విషయం రోజూ బళ్ళో పిల్లలకు చెప్పే నేను, నా అజ్ఞానాన్ని చిరునవ్వులో కప్పుకొని, స్కూలు పిల్లాడిలా శ్రద్ధగా విన్నాను.

"ఎందుకో పిలిచారట" అన్నాను.

"మరి లేకపోతే నీ యింటికెప్పుడన్నా వస్తానా ఏంది? మీరంతా ఒకటే రకం గదటయ్యా పంతులూ! ఏదన్నా అడగటంగానే తెప్ప తగలేసే సామెతలే గంద, మరేటన్నా!"

ఏదైనా తన పనికి వాడుకోవే ముందుగా విధిగా ఈ వాక్యం వాడుతారు రెడ్డిగారు.

"ఎంతమాట! మీ మేలు మరచిపోతానా?... పనేమిటో సెలవియ్యండి" అన్నాను.

"రంగయ్యా!" అని గట్టిగా అరిచారు రెడ్డిగారు—వందిమాగధుల వైపు చూసి.

బయటగాలి లోపలకూ, లోపలి గాలి బయటకు పోటానికి వీల్లేని ఆ గది నుంచి ఒక్క శబ్దం కూడా తప్పించుకు పోటానికి సాహసించదని తెలియక కాదు. పక్కనే ఉన్న ముగ్గురు వందిమాగధుల్లో 'రంగయ్య' ను కేకేసుకు రటానికి కదిలారు.

"ఎల్లుండయ్యా మీరు. చెప్పా గదా! మంత్రి గారితో మీటింగజెప్పించా. మీటింగ్ల మీద పని ఉవుద్ది. ఒక్కటే. మీరెట్టుకోవాల్సింది ముందే ఎట్టుకోవాల. ఆలోచించుకు మొత్తం పట్టుక రండి."

రెడ్డిగారికి తన స్వంత విషయాలు మినహా మిగతా వ్యవహారాలన్నీ ఎంతటివైనా పదిమందిలోనూ చర్చించడం అలవాటే. వాళ్ళు ముగ్గురూ ఇబ్బందిగా మొహం పెట్టి నావైపు చూశారు. తప్పనిసరిగా నా ఉనికిని అంగీకరించి, ఉమ్మడిగా నసిగి, ముగ్గురి తరఫున ఒక్కడు నోరు విప్పాడు.

"మరీ అంత ఎక్కువైతే ఎక్కడ్నుంచి తెచ్చుక రాగలమండి... మా బాధలు తమకీ తెలిసినవే గందా.. పిల్లలు గలోళ్ళం..."

"పిల్లలు గలాళ్ళయితే మరింక అళ్ళనే జూసుకుంటుండండి. ఈడకెందుకు?... నది దాటాలంటే నావే. ఏవన్నా గానీ అన్నమాట మీదే నిలబడతా. తెలుసు గదా. మరింకెళ్ళండి." అంతకన్నా ఎక్కువ టైమ్ వాళ్ళకు కేటాయించడం ఇష్టంలేక వాళ్ళను డిస్మిస్ చేసేసి నా వైపు తిరిగారు రెడ్డిగారు.

• • •

రెడ్డిగారు నన్నూ, నేను రెడ్డిగార్నీ ఇంతప్పట్నుంచీ ఎరిగున్నాం. రమారమి ఒకే వయసు. ఒకే వూరువాళ్ళం. ఎటొచ్చీ రెడ్డిగారు కామందుల కుటుంబంలో నుంచి వస్తే, నేను కన్న పిల్లల కింత కూడు పెట్టగల స్తోమతు కూడా లేని కుటుంబంలో పుట్టిన కొనపింజని.

ఇద్దరం ఒకే నేల బడిలో చదివాం. అప్పుడు రెడ్డిగార్ని "ఒరేయ్ రెడ్డీ! నువ్వెట్టి మడ్డిసి, జడ్డివి" అని తెగ ఏడిపించే వాడిని. రెడ్డిగారికి రాని లెక్కలూ, గట్రా నేనే చేసిపెట్టే వాడిని. కాని మా ఇద్దరి మధ్యా అంతరం అతి వేగంగా పెద్దదవుతూ వచ్చింది. ఒక్క ముక్క కూడా స్వచ్ఛంగా ఉచ్చరించలేక పోయినా రెడ్డి గారికి ప్రత్యేకమైన కుర్చీ, స్కూలు కంతకూ ఫస్టున ఉన్నా నాకు వెనకనున్న కుంటి బెంచీ తప్ప లేదు.

పాతికేళ్ళ ప్రాయానికి రెడ్డిగారు రెండువందల ఎకరాలకు ఆస్తిపరుడూ, వూరంతా పలుకుబడీ ఉన్నా యాసమాట మాత్రం మొన్న మొన్న ఎలక్షన్లలో గెలిచి నాగరికత పలుగురి మధ్యా పడే వరకూ పోలా. ఇప్పటికీ సగం యాస దొర్లేస్తుంటారు. కాని స్టేజి ఎక్కి మైకు ముందు నిలబడి మాట్లాడటం మొదలు పెడితే మటుకు ఒక్క యాస మాట కూడా దొర్లదు — ప్రత్యేకించి తన వాళ్ళ కోసం కావాలని మాట్లాడితే తప్ప!

చిన్నప్పటి లాగానే రెడ్డిగారు నన్ను "ఓరే! పంతులూ!" అనే ఇప్పటికీ పిలుస్తున్నా "ఒరేయ్ రెడ్డీ" అనటం మానేసి చాలా ఏళ్ళు దాటింది. బియ్యే, బియ్యీడీ పాసయి మాస్టరు గిరీ సంపాదించుకొన్న నాకు జిల్లా పరిషత్తు ఏజన్సీ ప్రాంతంలో పోస్టింగు ఇస్తే, రెడ్డిగారు చక్రం అడ్డేసి వూరు దాటి పోకుండా ఆపి ఎంతో మేలు చేశారు. జిల్లా పరిషత్తు వారు కనీసం ఏడాదికొక సారు నన్ను బదిలీ చెయ్యటం, రెడ్డిగారు ఆపుకోటం యథావిధిగా సంవత్సరంలో నెలలు ఒకదాని వెంబడి మరొకటి క్రమం తప్పకుండా ఎలా వస్తాయో అలా తప్పకుండానూ జరుగుతోంది. దానికి ప్రతిగా నేను రెడ్డి గారికి ఎప్పటికీ ఋణపడి ఉన్నాను, ఉంటాను కూడా. అంతేకాదు ఎడపా దడపా రాత కోతా వ్యవహారాలు చూడటం, వారి పిల్లలకు చదువు చెప్పటం అలా ఉండగా, ప్రత్యే

పాతకెరటాలు-పాతకెరటాలు-పాతకెరటాలు-పాతకెరటాలు-పాతకెరటాలు-పాత

మీరు మెచ్చే పుస్తకాలు...

జీవన స్వప్నం—చివుకుల పురుషోత్తం... 12-00
అదిగో పులి— ముళ్ళపూడి వెంకట కృష్ణమూర్తి... 9-00
జీవన పోరాటంలో ఆశల ఆరాటం—P.V.R. శివకుమార్ 10-00
ప్రేమించడం ఎందుకు?—విమలారామం, రామచంద్రరావు 10-00

భారతదేశంలోనేనా ప్రపంచం మొత్తం....
లక్షల లక్షల కాపీలు అమ్మిన ఉత్తమ నవలల కదంబం.....
పాత కెరటాలు— మాలతీ చందూర్........ 1200

సీతా చరితం (రామాయణకథ-వినుకొండ వసుధ రంగాచార్య... 18-00
దృష్టి— ఎన్. ఆర్. నంది........ 10-00
సీత— ఎన్. ఆర్. నంది........ 10-00
రెక్కలు-చుక్కలు— మాలతీ చందూర్........ 10-00
చంపకం-చెదపురుగులు— మాలతీ చందూర్.. 7-00
రేణుకాదేవి ఆత్మకథ— మాలతీ చందూర్........ 7-00
ప్రేమే కావాలి— విమలారామం........ 7-00

నవయుగ బుక్ సెంటర్ ఏలూరు రోడ్, విజయవాడ-2.

పాతకెరటాలు-పాతకెరటాలు-పాతకెరటాలు-పాతకెరటాలు-పాతకెరటాలు-పాతకె



# మనకేల?

ఆర్. ఎస్. కృష్ణమూర్తి

కింద ఎలక్షన్లలో ప్రచారానికైతే నేమి, సభలలో రెడ్డిగారు చేయవలసిన ప్రసంగాలు తయారు చేయటానికైతే నేమి నా కృతజ్ఞతనూ, ఋణాన్నీ బాంకు నుంచి సొమ్ము విత్ డ్రా చేసుకున్నట్లు వాడుకొంటూరు రెడ్డిగారు.

* * *

"అబ్బాయి పెళ్ళి కుదిరిందోయ్ పంతులూ!"

"అట్లాగా! చాలా సంతోషం!"

"ఎవరి పిల్ల అనుకున్నావేం?... మన రేవన్నా మంత్రి నారపరెడ్డి లేడా? అతని కూతురే."

"చాలా బాగుందండీ! మీరు తలుచుకొంటే ఏం చేయలేరు గనుక! చీఫ్ మినిస్టరు కూతురినైనా కోడలిగా తెచ్చుకోగలరు" అన్నాను చిరునవ్వుతో.

"ఆ! దానికేముంది లేవయ్యా! యుగాదినుంచి వచ్చుకుంటే నారపరెడ్డినే చీఫ్మినిస్టరు చేసేస్తే సరి!" అన్నారు రెడ్డిగారు నవ్వుతూ. "దాన్సంగతలా ఉంచుగానీ, మన తరుపు నుంచి చేయేటి చెయ్యాలి, ఏపేటి గావాలి అయ్యన్నీ నువ్వే చూసుకోవాల. పురోహితుడ్ని దగ్గరుండి నువ్వే తీసుకురావాల. ఈ సంగతులన్నీ నాకేటి తెలుస్తాయి? ఏటి గావాలో ఏటో నాకో లిస్టిచ్చెయ్యి. రేప్పొద్దున్నే హైదరాబాదెళ్ళి పోతన్నా—అయ్యన్నీ అక్కడే కొని పారేత్తా... నూట పాతిక తులాల బంగారం పెడతన్నాలే కోడలికి. లేకపోతే మన పరువేటుంటది?... నా ఆడోళ్ళంతా ఇక్కడ నుంచే పెళ్ళికి బయల్దేరాలంటున్నారు. అక్కడే ఉన్నాం గదా, పెళ్ళి ఇక్కడికి సెంచెల్లడం ఎందుకంటే ఇవి పించుకోట్లా. ఏటంటాం?... నా కియ్యన్నీ చిరాకు!"

"అమ్మగారు చాలా కరక్టుగా చెప్పారండి. మన వూరా, మన ఇల్లా—పెళ్ళికి ఇక్కడనుంచే తరలి వెళ్ళటం సబబు. అసలు ఈ చుట్టుపక్కల వాళ్ళన్నీ మీ ఇంట్లో పెళ్ళంటే వాళ్ళింట్లో ఉన్నట్టే సంతోషిస్తారు. మన వూరికే పెళ్ళి కళ వస్తుందండీ."

సరస్వతీ, ఆత్మనిందా నా లక్ష్యంగా పెట్టుకొని ఎన్నేళ్ళయిందో మరిచేపోయాను. జీవన సమరంలో కాలు నిలద్రొక్కు కోటానికీ, వూపిరి పీల్చుకోటానికీ వీలుగా మనసును మార్చేసుకుని, బుద్ధిని మొద్దు బార్చి, అవకాశం దొరికి నప్పుడల్లా అంతో ఇంతో ఉన్న వాడిని ప్రతివాడినీ ఆకాశాని కెత్తేసే అలవాటు తప్పనిసరిగా చేసుకున్నాను.


రెడ్డిగారు ఇంకా ఏమేమో చెప్పుకుపోతున్నారు. నేను చిరునవ్వు చిందిస్తూనే ఉన్నాను. రెడ్డి గారి కొడుకు కన్న రెండేళ్ళు పెద్ద మా రెండోది. మొదట దానికే మొగుడు లేడు. మనసులో ఏ మూలో ఏదో ఈర్ష్యో, అసూయో, ఎవరి మీదో కోపమో, కపో కలగా పులగంగా ఉంది.

మినిస్టరు కూతురంటే మరి 'ల' కారాలమీద ఉండే ఉంటుంది కట్నం. అబ్బాయి డాక్టరు కోర్సు పదేళ్ళ బట్టి చదువుతున్న 'రిఫర్డ్' విజ్ఞానిఅయితే మటుకేం? ఎందులోనూ ఎవరికీ తీసిపోడు. మిగతా విషయాల్లో తండ్రంత తెలివీ ఉంది మరి! అడగనా మాననా అని పలుమార్లు మథనపడి ఆఖర్న అడిగాను. "అయ్యా! చాలా లక్షణమైన సంబంధం కుదిరింది. ఖ్యాతంతా మీదేననుకోండి... మరి... ఇంతకూ ఎన్ని లక్షలేనండి?" నసుగుతూనే, రెడ్డిగారు ఏం కోప్పడతారోనని భయపడుతూనే అడిగాను.

ఎందుకంటారేమో! రెడ్డిగారు గండర గండడు. తెలుగు గడ్డ మీదంచి కట్న పిశాచిని తరిమి తరిమి కొడతానని కంకణం కట్టుకున్నవాడు. మొన్న మొన్న ఎలక్షన్ల ముందు, పది మంది కుర్రాళ్ళను పోగుచేసి, సభలూ వూరేగింపులూ జరిపి, తన నియోజక వర్గంలో పట్టుబట్టి, భయపెట్టి, మభ్యపెట్టి సామ దాన భేద దండోపాయాలన్నీ ప్రయోగించి పది పదిహేను వివాహాలు కట్నం లేకండా సామూహికంగా చేయించిన ఉద్దండుడు. తనవరకూ వస్తే తగు వుంటుందా, ఉండదా అన్న మీమాంస మనసులో రగులుతూఉంటే ఆపుకోలేక అడిగేశాను గాని, ఏమో ప్రభువుల ఆగ్రహావేశాలకు గురైతే శంకరగిరి మన్యం వలస వెళ్ళక తప్పేనా?

అనుకున్నంతా అయింది. రెడ్డిగారు డైనమైట్ పేలినట్టు పేలి విరుచుకు పడ్డారు...

"ఏమంటివి? కట్నమా?" గట్టిగా అరిచారు, "వెళ్ళయితే వెళ్ళినాయి గానీ పంతులూ! నీకూ బుద్ధి సున్నాయేనయ్యా!... ఏంటి? ఎమ్మెల్యే రెడ్డిని, కట్నాలని ఈ భూమిమ్మంచి తరిమి గొడతానని పంతం బట్టి వాడ్ని నన్నట్టుకుని మరే నన్నా నీ కొడుక్కు ఎంత కట్నమడుగుతావు?... చిన్నప్పటి స్నేహం ఉండబట్టి బతికిపోవు. ఇంకోళ్ళయితే ఈసరికి భూమిమ్మీద నూకలు చెల్లిపోను... ఎంచేపూ సొంతానికి జూసుకోడమే గాని దేశాన్ని బాగు జేద్దామన్న ఆలోచనే ఉండదు మరేమన్నా! మాండబలో గొడ్డు వేసయ్యా పంతులూ నువ్వూను!... ఇదిగో ఇందికే ఇట్టా తగలడ్డది దేశం! ఇంకేటి బాగుపడద్ది? బట్టేదే. మరదు గందుకే నవ్వకే ఉండిపోయింది. ఎదగాలయ్యా పంతులూ! నువ్వింకా బాగా ఎదగాల. తిన్నంగా దారి చూపిస్తున్నా జడలేకపోతే ఎందుకయ్యా నీ చదువు?... అందర్నీ అడగినదాంట తొలి నేనడగ్గ దాన్లంట పోతావుకున్నావా?... నేనా ర్న్నె' లీడర్ని... అంటే ముందుండి నడిపించే వాణ్ని... తెల్దూసా?... మరిక లాటి పిచ్చి పిచ్చిగా వాగమాక! ఇదిగో పంతులూ! నాయకత్వం అంటే నిప్పుడిండం




● జి. హేమంత
మధువని ........ 8.00
వెలుగు నీడలు...... 9.00
నేరం ఎవరిది?..... 7.00
జీవనహేల....... 7.00
వాసవి.......... 7.00

● కృష్ణ
యాత్ర.......... 11.00
పిపాసి.......... 9.00

● శ్యామల
జీవన స్రవంతి...... 6.50
ఏ దేశమేగినా...... 6.00

● ఆర్. సంధ్యాదేవి
పచ్చల పల్లకి ..... 12.00
అగ్నిరేఖ ...... 10.00
మమతల దీపాలు.... 12.00
అందానికి హారతి..... 11.00
కళ్యాణి బొట్టు ...... 9.00
కవితేశ్వర్ కృష్ణమోహన -7.00
కన్నీటి కెరటాలు.... 7.00

● యన్నికుల శాలిని
జీవనదీపం ..... ... 8.00
కన్నీటి దీపాలు...... 9.50
అతకని బ్రతుకులు.... 7.50

[illegible]నా కన్నీళ్ళే! ... మానస .......... 6.00
వందన ..... ....డా॥ సి. శకుంతలాదేవి...... 10.00
కాలయోగంలో జీవన కలశం ..సామవేదుల గీతారాణి -16.00
[illegible] కాశ్మీరం ... లక్ష్మీరమణి ... ...... 7.00
అనురాగబంధం ... యస్. రాజేశ్వరి ... .... 8.00
రంగుల స్వప్నం .... అప్పాజీ.... ....... 9.00
తథాగతుని కథ .... యస్. రత్నబాబు...... 7.00

పుస్తకం ఒకటికి 1 రూపాయికి తగ్గించి M.O.-చేయండి!! ●
ఆ 1 రూపాయికి V.P. పెట్టి పోస్టులో పంపగలము! ●●●

దేవేంద్ర పబ్లిషర్స్
విజయవాడ - 520 002

న వ రం గ్ ప బ్లి కే ష న్స్
ఏలూరు రోడ్డు, విజయవాడ - 520 002


గాదయ్యా—నువ్వు చెపుతున్న దాంట్లో నీకే నమ్మకం లేకపోతే సరే నీ వెంటొచ్చే వాళ్ళకేటి చెప్పగలవు?... మేమంటే అంత చులాగ్గా చీపి పారేస్తున్నావు,,, డబ్బు మనిషిని గాదయ్యా నేను! పిచ్చిపలు — పిచ్చిపలు మనిషిని. అదు—నా వియ్యంకుడు — అంటుం గోత్రం నీ కెంత కట్నం గావా లడుగు ఇచ్చేత్తాను. కాని నువ్వే మేటి అంత పిచ్చిపలులేని వాళ్ళం? నువ్వే మేటి అంతడు క్కువే వాళ్ళం? పెళ్ళి చేస్తున్నాం గాని సరే గన్నా, అడుక్కోటంనా లేదు, అమ్ముకోటంనా లేదు ఎరుగుదువా?''

రెడ్డిగారలా ఆవేశంగా ఎంత చేసిలా గాట్లా డేగో గాని, అంతసేపూ అడవుగా, ఏటవ్వీ ప్రేంతాలా, ట్రాసప్పఫర్లు, కష్టాలగా, బాధలా, రోగాలా నా కళ్ళముందు తిరుగులాడే ఉన్నాయి. ఇహ నీ కష్టాలు తప్పనిసరిగా ఎదుర్కోవలసిందేనా? అమ్మో! వెంటనే విరుగుడు పడకపోతే ప్రమాదమే!

"అమ్మమ్మమ్మ! రెడ్డిగారలా రుద్రావతారం దాలిస్తే మాబోటి వాళ్ళం మీ నీడన బ్రతికేవాళ్ళం, మీ మోచేతి నీళ్ళు తాగి, మీ ఉప్పు తింటున్న వాళ్ళం ఏమై పోవాలి చెప్పండి? ఏదో మంద బుద్ధి, సంకుచిత స్వభావం—వెలుగు చూపినా చూడలేని వాళ్ళం — మీరలా కోపగిస్తే మాడి పోతాం! ఏదో తెలియక చేసింది గాని తెలిసి చేసిన తప్పు గాదు. మీ అంత ఉన్నత స్వభావుల్ని, మేరు వంత దృఢ చిత్తులనూ, ఉదాత్త ఆశయాలు గలవార్ని, మా వంటి వార్ని పైకి తీసుకు రావటంలో కృషి చేస్తున్న ఆదర్శవాదులూ మహా నాయకులూ అయిన మిమ్మల్ని ఈ ప్రశ్న అడిగి కించపరచిన దోషం ఎంతటిది?... క్షమించండి... నా తెలివి తక్కువని క్షమించానంటే గాని నాకు నిష్కృతి లేదు... పచ్చి మంచినీళ్ళు కూడా తాగకుండా కఠోరమైన నిరాహార దీక్ష పూని ప్రాణాలైనా వదిలి ప్రాయశ్చిత్తం చేసుకుంటాం మీ గుమ్మం ముందే'' అన్నాను నాకున్న పౌరాణిక, వాస్తవిక, అధివాస్తవిక పదజాలం అంతా వెదికి వెదికి, పదాలను అతి జాగ్రత్తగా అతికి.

"సర్లేవయ్యా! శుభమాని పెళ్ళి తలపెడితే, మరేవన్నా నిరాహార దీక్షలూ, ప్రేణాలు ఒదిలీడాలూ,,. ఎక్కడి కెళ్ళినా దప్పకుండా ఉన్నయ్. ఎందుకులే గొడవగాని, గేపకం ఉంచుకో. ఇంకెప్పు డిలాటి కూతలు కుయ్యమాక!'' అన్నారు రెడ్డిగారు.

"హమ్మయ్య! ఆపద గట్టెక్కినట్టే'' అనుకున్నాను.

ఆ తరవాత గంటన్నర సేపు ఈ పెళ్ళి ఎలా నిశ్చయం అయినదీ, పెళ్ళిచూపుల తంతు ఎంత ఆదర్శవంతంగా నడిపించిందీ వివరించి చెప్పారు రెడ్డిగారు.

* * *

రెడ్డిగారు పురమాయించిన పనుల మీదని నా స్వంత పనుల కన్న ఎక్కువగా శ్రద్ధ తీసుకు అహర్నిశలూ తిరిగాను. అంత పెద్ద వారింట పెళ్ళంటే మాటలా మరి! ఒక దాని వెంట మరొ

కటి అట్లా ప ులు వస్తూనే ఉన్నాయి—రెడ్డి గారు నాకు పురమాయిస్తూనే ఉన్నారు. నేను చేస్తూనే ఉన్నాను.

ఇదిగో ఇవాళే పెళ్ళి వారంతా తరలి హైదరాబాద్ వెళ్ళారు ఇదిగో, ఇప్పుడు వూపిరి తీసుకోవటానికి తీరిక చిక్కింది. గత వారం రోజులుగా ఎప్పుడేం తిన్నానో, ఎంతసేపు కన్ను మూశానో ఆ భగవంతుడికే ఎరుక! శరీరంతో అంగాంగమూ ఎదురు తిరుగుతూంది. ఎట్లాగో ఇల్లు చేరి, నాలుగు మెతుకులు కలికి, నడుం చేరవేస్తే గాని మామూలు మనిషిని కాలేను. అయినా ఉడతా భక్తిగా నా చేతనైనా పనులు చేసి పెట్టి రెడ్డి గారి అగ్రహాన్ని తశ్మాంతి చేశాను. ఇహ భయం లేదు. అదీ సంతృప్తి. కాళ్ళు మొరాయిస్తున్నా బల వంతాన అడుగులు వేస్తున్నాను.

"ఏంటండోయ్ పంతులు గారూ! అయిపోయిందేమిటి సంబరం? ... నాకు తెలియకడుగుతా గాని, మరి పెళ్ళికి మిమ్మల్ని పిలవలేదా రెడ్డి?... అవున్లెండి. పెళ్ళి కెడుతూ పిల్లినెందుకూ చంకన? ఏది ఎక్కడ తెగ నర కాలో రెడ్డికి తెలిసినట్టు మరొకడికి తెలియదు."

ఎదురుగా రామస్వామి. చదువుకున్న వాడే. బుద్ధిమంతుడే. ఆవేశం పాలు ఎక్కువ. ముఖ్యంగా రెడ్డి గారంటే ఒంటి కాలి మీద లేస్తాడు.

"నేను వెళ్ళి మాత్రం ఏం చెయ్యాలిలెండి. ఉండిపోవటమే ఉత్తమం" అన్నాను — లోపల్లోపల ఏదో కలుక్కుమన్నా.

"మరే, ఇక్కడి ఆరవ చాకిరీతో వదిలిపోయింది. అదీ నయమే. కానీ ఇంత పనీ చేయించుకుని పెళ్ళికి పిలవటానికేనా పనికి రాలేదే మీరు! ఎంతసేపూ స్వంతానికే గాని..."

"అగం డాగండి! మా రెడ్డి గార్పలా అంతంత లేసి మాటలు అడకండి! ఆయన ఒక మహానుభావుడు. నడిరోడ్డు మీద ఆయన్నిలా అపనిందలు వేసి ఆడి పోసుకుంటే పాపం కూడాను."

రామస్వామి వెక్కిరింతగా నవ్వాడు. "మహానుభావుడా?... ఆడిలో ఏందయ్యా నువ్వు జూసిన గొప్పదనం?"

"ఇంతకంటే ఏం గావాలి?...'కో' అంటే కోటి మంది లక్షల మీద కట్నం ఇచ్చి పిల్లను ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నా, రెడ్డిగారు పైసా కట్నం తీసుకోకుండా కొడుక్కి పెళ్ళి చేస్తున్నారు. ఆశయాలకూ ఆదర్శాలకూ బద్ధుడై పదిమందికీ మార్గదర్శకుడు కాలేదా? అసలు పెళ్ళి చూపులెలా జరిగాయో చెప్తే ఆశ్చర్యపోతారు. నభూతో నభవిష్యతి. అమ్మాయిని తీసుకు రావటం, అబ్బాయి ముందు కూర్చుండబెట్టడం, పాటలొచ్చా, వంటలొచ్చా, ఇట్లా నడువు, గోళ్ళా కాళ్ళా చూపించు—ఇట్లాంటివేం లేవు. కారులో పబ్లిక్ గార్డెన్స్‌కి పిల్లనూ పిల్లాడినీ తీసుకుపోయి 'మీరిద్దరూ మాట్లాడుకోండ'ని అక్కడ వాళ్ళని వదిలేసి వియ్యంకులిద్దరూ వెళ్ళిపోయార్ట. అబ్బాయీ, అమ్మాయీ నిర్మోహమాటంగా మాట్లాడుకుని, ఒకర్నొకరు అర్థం చేసుకుని పెళ్ళికి ఒప్పుకొన్నార్ట! ఇది ఆదర్శ వివాహం కాదా?" అని ఎదురు ప్రశ్న వేశాను, రెడ్డిగారిని 'డిఫెండ్' చేస్తున్నానన్న గర్వంతో.

"ఎంత పిచ్చాడివయ్యా పంతులూ! అతగాడు చెప్పిందే నీకు వేదం—మరో ఆలోచనే రాదులా ఉంది... కట్నం వద్దన్న దెందుకంటావు? వియ్యంకుడు కోటికి పడగలు ఎత్తినవాడూ, మంచి పదవిలో ఉన్నవాడూను. ముసలాయనకి ఒక్కర్తే కూతురు. తరవాత ఆస్తంతా కూతురిదే. మరి వేరే కట్నం దేనికి?... అసలు విషయం చెప్నా? నారపరెడ్డి కూతురిని ఇతగాడి ఇంట్లో ఇవ్వటానికి ఒప్పుకోనే లేదు. పార్టీ వ్యవహారంలో బ్లాక్ మెయిల్ చేసి, భయపెట్టి ఈ సంబంధం కుదిర్చేడు. అదంతా లోగుట్టు. బయటకు మాత్రం ఆదర్శవాదిగా తొడుగు. మీరంతా గొర్రెల మందలు. మీ మద్దతుండబట్టే వాడి ఆటలు సాగుతున్నాయి. అంత ఆదర్శవాదే అయితే మంత్రి కూతుర్ని ఎందుకు ఎంచుకున్నట్టు? పేదా సాదా ఎంతో విద్యా గుణ సంపన్నులు ఎంతమంది లేదు? మరి వాళ్ళలో ఒకరిని ఎందుకు చేసుకోలేదు?"

రామస్వామి మాటలు మరి విని చెడిపోదలచుకోలేదు నేను. నాలో అణగారి పోతున్న ఆలోచనలు లేపి అక్కరలేని చిక్కుల్లో చిక్కుకు పోదలచుకోలేదు. అందుకే కదిలిపోయాను ముందుకు. రెడ్డి గారి దృష్టిలో మంచిగా ఉంటేనే మనకీ పాటైనా మనుగడ. అయినా అంతస్తులు చూసుకోకుండా వియ్యమందటం ఆదర్శం ఎలా అవుతుంది?

రాజకీయాలో తల దూర్చడం, దిమ్మ దిరిగేలా దెబ్బలు తిని తల బొప్పి కట్టించుకోటం ఏల? కొద్దిలో అప్పుడే చావు తప్పి కన్ను లొట్ట అవనే అయింది.

రెడ్డిగారూ, వారి లాటి పెద్దలూ మనకు వెలుగు చూపిస్తారు—ఆ వెలుగులో వారు చూపిన దారినే మనం నడుద్దాం.

వారే చీకటి దారుల పయనిస్తే మాత్రం మన కేల? •


# మీకు గుర్తులేదా?

## పళ్లు, చిగుళ్ల ప్రపంచంలో ఒక కొత్త అద్భుతం

## ఫ్లోరైడ్‌తో ఫోర్‌హాన్స్ టూత్ పౌడర్

ఫ్లోరైడ్‌యుక్త ఫోర్‌హాన్స్ టూత్ పౌడర్ నిజంగా అద్భుతమైన టూత్ పౌడర్. ఇది ఆధునికమైనది, నురుగు నిచ్చేది, మెత్తటిది మరియు మృదువైనది. నియమానుసారం దీన్ని ఉపయోగించడం వల్ల పళ్లకు పరిశుభ్రత, చిగుళ్లకు మాలిష్ లభిస్తుంది. దాని ఫలితం గట్టి పళ్లు, ఆరోగ్యమైన చిగుళ్లు!

ఫోర్‌హాన్స్ టూత్ పౌడర్‌ను నియమానుసారం ఉపయోగిస్తే పళ్లు, చిగుళ్ల బాధలు ఉండవు. దంత వైద్యుడు సృష్టించిన ఫోర్‌హాన్స్ టూత్ పేస్ట్ ఉత్పత్తి దారులే దీనిని కూడా ఇప్పుడు తయారు చేశారు.




180 గ్రా., 90 గ్రా., 45 గ్రా. డబ్బాలలో లభిస్తుంది.

187 F 152 Tel